క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

రాజాపేట : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద హైదరాబాద్‌కు చెందిన సుప్రజ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్య శిబిరం నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మోత్కూరుకు చేరిన గోదావరి జలాలు



బిక్కేరులో ప్రవహిస్తున్న గోదావరి జలాలు

మోత్కూరు : గంధమల్ల రిజర్వాయర్ గేట్లను 15 రోజులు క్రితం ఎత్తడంతో గోదావరి జలాలు బిక్కేరు వాగు గుండా శుక్రవారం మోత్కూరుకు చేరాయి. దీంతో బిక్కేరువాగు జలకళను సంతరించుకుంది. యాసంగి పంటలు ఎండి పోతున్న తరుణంలో బిక్కేరులో గోదావరి జలాలు పారుతుండడంతో ఆయకట్టు రైతులు చిప్పలపల్లి కొండయ్య, కడారు మల్లయ్య, బుర్ర శ్రీనివాస్‌తో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గట్టు గణేష్ రూ.14 వేలు, గుండు సుజాతకు రూ.60వేలు, చిన్నము సత్య నారాయణకు రూ.లక్ష చెక్కులను అందుకున్నార. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, ఉక్కుర్తి చంద్రయ్య, కల్మూరి చంద్రయ్య, బూడిద బిక్షం, బైరు సైదులు, పిట్టల గణేష్ , బూడిద జాంగిర్, పాలిపాక ప్రభాకర్, శౌరి ,దుడ్డు రమేష్, చెవ్వ వెంకటేశం, ఎడవల్లి నరసింహ, చెవ్వరాజు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు అశోక్‌కు సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడి నియామకమైన ఊట్కూరు అశోక్‌ను శుక్రవారం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి పార్లమెంటు నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి



విరాళం అందజేస్తున్న దాత

గుండాల : కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామానికి చెందిన అత్తి ఉషా నరేష్ వర్మ అన్నారు. కట్ట మైసమ్మ ఆలయంలో విశ్రాంతి గది నిర్మాణం కోసం శుక్రవారం ఆయన రూ.1,10,116లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అత్తి వెంకటయ్య, పందుల వెంకటయ్య, అత్తి భాస్కర్, అత్తి సత్తయ్య, వీరస్వామి, కంబాల కుమార్, దేవేందర్, శ్రీరాముల రాజు, ఉగ్గె సంతోష్, సురేష్, అత్తి శ్రీకాంత్, రవి, మాదరబోయిన నర్సింహ, రాజు, మైస రమేష్ పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

వలిగొండ : బేటీ బచావో- బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నాగారంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం తన్విక పేరున మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం సభ్యులు భార్గవి, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, రేణుక, ఆయా మమత పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు

- నిర్వహణ సరిగా లేక చెత్తా చెదారంతో నిండిన బ్రిడ్జిలు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు





చౌటుప్పల్ పట్టణంలోని ఫుట్‌ఓవర్ బ్రిడ్జిపై పేరుకుపోయిన చెత్తా చెదారం

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న రెండు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలో, భాస్కర్ టాకీస్ ఎదుట ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించారు. రోజుల తరబడి వాటిపై పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందని పలువురు వాపోతున్నారు. మున్సిపల్ సిబ్బంది, హైవే నిర్మాణం చేపట్టిన గుత్తేదారు సంస్థ గాని ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను శుభ్రం చేయకపోవడంతో బ్రిడ్జిలను వినియోగించేందుకు పాదాచారులు అనాసక్తి చూపుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

ఫుట్ ఓవర్ బ్రిడ్జిల వద్ద లిఫ్టులు, ఎస్కలేటర్లు లేకపోవడంతో వీటిని జనాలు వాడటం లేదు. దీనికి తోడు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు ఇరువైపులా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఇరువైపులా ఫ్లెక్సీలు అడ్డుగా ఉండడంతో తాగుబోతులు, బిచ్చగాళ్లు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు అడ్డాగా మార్చుకుంటున్నారు. దీంతో బ్రిడ్జిలపై తాగి పాడేసిన ఖాళీ సీసాలే దర్శనమిస్తున్నారు. ఈ ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల గుండా ఒకసారి వెళ్లిన వ్యక్తులు మరోసారి వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు. ప్రమాదకరమని తెలిసినా రోడ్డు దాటే అవతలి వైపుకు వెళ్తున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను శుభ్రం చేయించడం లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్వహణ లేకపోవడంతో బ్రిడ్జిలు చెత్తాచెదారంతో నిండాయి. చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. బ్రి డ్జిలపై నడిచేందుకు జనం ఆసక్తి చూపించడంలేదు. బ్రిడ్జిలను ఎవరు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రమాదమని తెలిసినా రోడ్డు దాటే అవతలి వైపుకు వెళ్లాల్సి వస్తోంది.

– తొర్పునూరి పరమేష్, స్థానికుడు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



షమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు

భువనగిరిటౌన్ : ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, మాల మహానాడు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఆ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జస్టిస్ షమీమ్ అక్తర్ రిపోర్ట్స్ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్లు పెంచాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా చూపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెనుక్కు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కంచి మల్లయ్య, దొంత సత్యం, అరిగే శంకర్, బొంతల నర్సింగరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాస మల్ల సుదర్శన్, నిలుగొండ శివ శంకర్, బత్తుల బాబు, కస్తూరి సత్యనారాయణ, ఎడబోయిన రమేష్, భూతం యాదగిరి, ఉద్యోగ సంఘం నాయకుడు గడ్డం యాదగిరి, మాదాసు వినోద్, సంగిశెట్టి స్వామి దాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలి

భువనగిరిటౌన్ : బస్వాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే బడ్జెట్‌లో బస్వాపురం రిజర్వాయర్‌కు రూ. 500 కోట్ల కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండ మడుగు నాగమణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

త్రిప్టు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూరు : చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సత్యనారాయణ

మోత్కూరు : త్రిప్టు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ అభివృద్ధి అధికారి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పాలడుగు గ్రామంలో చేనేత పొదుపు పథకం కోసం చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మగ్గం నేస్తూ చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నేతన్న పొదుపు త్రిప్టు పథకానికి ప్రతి కార్మికుడు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి నెల రూ.1200, అనుబంధ కార్మికులు రూ.600 చొప్పున బ్యాంకులో జమ చేస్తే ప్రభుత్వం రెండింతలు జమ చేస్తుందన్నారు. రెండు సంవత్సరాల తరువాత తీసుకునే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, కార్మికులు చింతకింది సోమరాజు, లక్ష్మి, నల్ల యాదగిరి, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

త్రిప్ట్ పథకంలో ప్రతిఒక్కరూ చేరాలి

భువనగిరిటౌన్ : త్రిప్ట్ పథకంలో ప్రతి చేనేత కార్మికుడు చేరాలని నేత మోత వ్యవస్థాపక అధ్యక్షుడు భువనగిరి శ్రీనివాస్‌నేత అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ ఫీల్డ్ ఆఫీసర్ హరీష్ నేతకు త్రిప్టు పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నేత మాట్లాడుతూ నిజమైన పేద మగ్గం కళాకారులకే త్రిప్ట్ పథకం వర్తింప చేయాలన్నారు. కార్యక్రమరంలో రాష్ట్ర జనరల్ సెక్రె టరీ రచ్చ ప్రభాకర్ నేత, గోపి, సురేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో విఫలం

బొమ్మలరామారం (తుర్కపల్లి) : నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆలేరు నియోజక వర్గంలో లో- ఓల్టేజి సమస్యతో వ్యవసాయ మోటారు పంపుసెట్లు కాలిపోతున్నాయన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరగలేదని రైతు భరోసా అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాగర్ల పరమేష్, మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, మేకల బాలకృష్ణ, గుగులోతు మోతీరామ్ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు యాకూబ్, గురువయ్య, లచ్చిరాం నాయక్, నర్సింహ నాయక్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కట్టెకోల హన్మంతు గౌడ్, తండ శ్రీశైలం, భాస్కర్, నోముల యాదగిరి, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతర బోయిన నవ్య, బత్తిని ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రాజాపేట : మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా పాండవుల శృతి, విద్యాశాఖ మంత్రిగా గడ్డం రేవతి, ఎమ్మెల్యేగా వల్లూరి వైష్ణవి, కలెక్టర్‌గా ఎర్రగుంట అంజలి, ఆర్డీఓగా కల్పకూరి అభినయ్, డీఈఓగా రాగుల సౌమ్య, ఎంఈఓగా సోలిపురం ప్రసన్న వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పాఠశాల చైర్మన్ అండాలు, ఉపాధ్యాయులు అరుణ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : చిన్నరావులపల్లిలో..

రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి



మాట్లాడుతున్న పైళ్ల ఆశయ్య

భువనగిరిటౌన్ : రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య కోరారు. పట్టణ కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని అవనగంటి స్వామి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలన్నిటిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు, రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు అవనుగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య, బొడిగె నరసింహ, ఐత రాజు రాములు, పొడాల బిక్షపతి భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం చక్రతీర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో యువతులు చేసిన కూచిపూడి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పరిశుభ్రత, ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రదర్శనలు నిర్వహించారు. బొల్లేపల్లి గ్రామంలో సహజ వనరులు, వాటి వినియోగం, మౌలిక సదుపాయాలు, పంటలు, సమస్యలు, పరిష్కారాలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి పంటలో అధిక దిగుబడి నిచ్చేందుకు పాటించాల్సిన నియమాలు గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, రైతులు వెంకట్‌రెడ్డి, మల్లేష్, రమేష్, విద్యార్థులు లక్ష్మి, భవానీ, వైష్ణవి, నేహ అక్షిత పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి



చౌటుప్పల్ : విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులపై దాడులు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ జిల్లా రమేష్, మహిళా ప్రతినిధి అల్లి స్వాతి, ఎగ్జిగ్యూటివ్ మెంబర్ జక్కర్తి శేఖర్, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, భిక్షపతి, తడక మోహన్, పరమేష్, జంగయ్య, ఎండీ.ఖయ్యూం, శ్రీశైలం, సత్యనారాయణ, జ్యోతి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

రామన్నపేట : రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై రంగారెడ్డిజిల్లా కోర్టులో శుక్రవారం రామన్నపేటలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్ మాట్లాడుతూ న్యాయమూర్తులు, న్యాయవాదుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో గాలి లింగయ్య, సంగిశెట్టి బాలరాజు, ఏళ్ల శ్రీశైలం, బర్ల డేవిడ్, పి.జగతయ్య, దినేష్‌కుమార్, నోముల స్వామి,వీరమల్ల రామనర్సయ్యగౌడ్, సుక్క శ్రవన్, దంతూరి సత్తయ్య, మామిడి వెంకట్ రెడ్డి, నూతి రమేష్ ఉన్నారు.



రామన్నపేటలో..

భువనగిరిటౌన్ : రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరిలో ఆ సంఘం అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదువ సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, బొల్లేపల్లి కుమార్, సీసా శ్రీను, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండీ నేహాల్, భీమగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పుల్వామా అమర జవాన్లకు ఘన నివాళి



భువనగిరి టౌన్ : అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పుల్వామా ఉగ్రదాడిల్లో అమరులైన వీర జవాన్లకు శుక్రవారం రాత్రి భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పుల్వామా ఉగ్రదాడిల్లో అమరులైన వీర జవానులకు శుక్రవారం మాజీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సిబ్బంది సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వడాయిగూడెం గ్రామం నుంచి యాదగిరిగుట్ట వరకు కొవ్వొతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమర వీరుల స్థూపం వద్ద వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ రమేష్, అశోక్, మిర్యాల కృష్ణ, రవికుమార్, మనీష్, యాదగిరి, పెద్దస్వామి, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి

ఆత్మకూరు(ఎం): గౌడ కులస్తుల సంక్షేమానికి చేస్తానని గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు గడ్డం దశరథ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన గౌడ కులస్తుల సమావేశంలో మాట్లాడారు. గౌడ సంఘంలో సభ్యులుగా ఉన్న వారందరికీ నా స్వంతం డబ్బులతో పాటు కౌడిన్య అసోషియోషన్ హాఫ్ నార్త్ అమెరికా సహకారంతో పోస్ట్ బీమా పాలసీ చేపిస్తున్నామన్నారు. గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య అధ్యక్షత వహించిన సమావేశంలో రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, ఉపాధ్యక్షుడుయ నాతి రాజు, వెంకన పాల్గొన్నారు.

తోపుడు బండ్ల కార్మికులకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలో సోడాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కార్మికులకు అండగా ఉంటామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో తోపుడు బండ్ల కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంతమంది నాయకులు తోపుడు బండ్ల కార్మికులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడ అయిలయ్య, బబ్బూరి పోశెట్టి, కానుగంటి రామచంద్రం, చాట్ల వెంకటేశ్, సోమేశ్వర్, రాము, దొరబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: ఆరు గ్యారంటీలు అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బేజాడీ కుమార్, సహదేవ్‌లు డిమాండ్ చేశారు. ఈ నెల 20న హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల భిక్షపతి, జనార్దన్, సోమయ్య, అడివయ్య, రాజయ్య, పద్మ, సుదర్శన్, నాగరాజు, శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

చౌటుప్పల్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. పట్టణంలోని రంగారెడ్డి స్మారక భవనంలో శుక్రవారం జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్బు సంచులతో వచ్చే బూర్జువా పార్టీలను తరిమికొట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రజల కోసం పనిచేసే సీపీఎంను ప్రజలు ఆదరించాలన్నారు. పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు సీపీఎం అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. సీపీఎం అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, సందీశ్వర్, చెన్నబోయిన వెంకటేశం, సుదర్శన్, కొండె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

వాగులో జారిపడిన యువకులు



యువకులను బయటకు తీస్తున్న స్థానికులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక వాగులో ఇద్దరు యువకులు జారిపడిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాల ప్రకారం.. గోదావరి జలాలతో మండలంలోని కొలనుపాక వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. శుక్రవారం సిద్దిపేట నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు వాగు దాటుతుండగా నీటి ప్రవాహానికి వాగులో పడ్డారు. ఈ ఘటనలో వారికి స్వల్ప గాయలయ్యాయి. స్థానికులు గుర్తించి వారిని వాగు దాటించారు. కాగా వాగు దాటుతూ నిత్యం ప్రమాదాలు జరుగుతున్న కనీసం వాగు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని పలువురు ఆరోపిస్తున్నారు.